# బాలల్లో రచనా నైపుణ్యాన్ని పెంపొందించాలి

హిమాయత్‌నగర్: బాలల్లో రచనా నైపుణ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. బాలసాహిత్యం – నా అనుభవాలు – సూచనలు అనే అంశంపై బాలచెలిమి పిల్లల వికాసం పత్రిక, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో నిర్వహించిన బాలచెలిమి ముచ్చట్లు 9వ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాలల్లో ఊహా శక్తిని పెంపొందించేందుకు అవసరమైన తోడ్పాటు కుటుంబంతో పాటు విద్యాలయాల నుండి చిన్న నాడే లభిస్తే మంచి ప్రేరణను పొందుతారని చెప్పారు. ఈ సందర్భంగా ముజ్‌షే దోస్తీ కరేగే హిందీ షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. సన్నిహిత ఉమెన్ – గర్ల్ సొసైటీ విద్యార్థులు బాల ల ముఖాముఖిలో పాల్గొన్నారు. రచయిత డాక్టర్ నాళేశ్వరం శంకరం, స్ఫూర్తి డైరెక్టర్ పద్మిని రంగరాజన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, డాక్టర్ ఎస్ రఘు పాల్గొన్నారు.

సాక్షి హైదరాబాద్
Sun, 09 December 2018
https://epaper.sakshi.com/c/34754577